విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 23 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రజలకు సురక్షిత మంచినీరు

మంత్రి కొల్లురవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం మండలంలోని గుండుపాలెం, వాడపాలెం గ్రామాల్లో రూ.13 లక్షలతో నిర్మించిన 0.50 ఎంఎల్టి, మైక్రోఫిల్టర్లను, కేపిటి పాలెంలో పునరుద్ధరించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే సురక్షితమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా మండలంలో 2.50 కోట్ల రూపాయలతో మైక్రోఫిల్టర్లను ఏర్పాటు చేస్తున్నామని, గుండుపాలెం, వాడపాలెం గ్రామాల్లో -మిగతా 2 లో ...

ప్రపంచానికే లెనిన్ మార్గదర్శి

విశాలాంధ్ర-నరసరావుపేట: జార్ చక్రవర్తుల రాజ్యాన్ని కుప్పకూల్చి, అక్టోబర్ సోషలిస్టు వ్యవస్థని జయప్రదం చేయటంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని, కారల్‌మార్క్స్ సిద్ధాంతానని ఆచరణలో చూపినటువంటి మొట్టమొదటి వ్యక్తి లెనిన్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో సోషలిస్టు వ్యవస్థాపకుడు లెనిన్ 155 జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిజం ఒక్కటే ప్రజలు ఎదుర్కోంటున్న అన్ని సమస్యలకూ ప్రత్యామ్నాయమని, ఆచరణలో నిరూపంచి లెనిన్ ప్రపంచానికే మార్గదర్శి అయ్యారని వెల్లడించారు. ప్రపంచంలో మొదటి సారి విప్లవం విజయవంతం చేసి, దోపిడీ లేని శ్రామిక రాజ్యం లెనిన్ రష్యాలో స్థాపించారన్నారు. రష్యన్ -మిగతా 2 లో ...

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కార్మికుల హక్కులను హరించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు జరిపే ప్రయత్నం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను గుంటూరు జిల్లాలో జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ఏఐటీయూసీ సమితి సమావేశం స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ లో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గంలోకి, ప్రజల్లోకి -మిగతా 2 లో ...

అంతర్ జిల్లా ఈ-బైక్ చోరీ ముఠా అరెస్టు

3

ప్రధాని పర్యటన పనులు వేగవంతం

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి తుళ్లూరు మండలం వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మే 2 వ తేదిన పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, సీఆర్డిఏ అడిషనల్ కమిషనర్ ఎం నవీన్ కుమార్ తో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం, ప్రధాని రోడ్డు షో చేసే మార్గాలు, ప్రధాన వేదిక పబ్లిక్, వివిఐపి, వీఐపీ గ్యాలరీలు వద్ద ఏర్పాట్లను కలెక్టర్ నాగలక్ష్మి -మిగతా 2 లో ...

క్లోక్ రూమ్‌లో భారీ సొత్తు

పెద్ద ఎత్తున నగదు, బంగారు, సిల్వర్ వస్తువులు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్‌లో సామాన్లు భద్రరిచే క్లోక్ రూమ్ నుండి అనుమానస్పదంగా ఉన్న ఒక బ్యాగ్‌ను గుర్తించి తనిఖీ చేయగా అందులో రూ.9,70, 200 నగదు మరికొన్ని బంగారు,సిల్వర్ వస్తువులు ఉండటంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకునట్లు గవర్నమెంట్ రైల్వే పోలీసు(జిఆర్‌పి) సిఐ జె.వెంకట రమణ తెలిపారు. మంగళవారం సిఐ మాట్లాడుతూ విజయవాడ రైల్వే జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్‌ఆదేశాలు మేరకు, రైల్వే డిఎస్‌పి జి.రత్నరాజు నేతృత్వంలో ఆర్పీఎఫ్,జిర్పీఎఫ్ బృందాలు రైల్వేస్టేషన్‌లో మంగళవారం తనిఖిలు చేస్తు ఉండగా లియో అనే రైల్వే డాగ్ స్క్వాడ్ 1వ నెంబర్ ప్లాట్‌పామ్ వద్ద ఉన్న క్లోక్ రూమ్ వద్ద ఆ డాగ్ అగిపోవటంతో అధికారులు సిబ్బంది అక్కడ తణిఖీలు చేయగా ఒక బ్యాగ్ అనుమానస్పదంగా కనపడింది.మధ్యవర్తుల సమక్షంలో దానిని ఒపెన్ చేయగా -మిగతా 2 లో ...

దోమల నివారణకు చర్యలు

మలేరియా, డెంగీ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి : కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి దోమల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేది శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ స్థాయిలో ప్రతి కుటుంబానికి దోమల వ్యాప్తిపై రూపొందించిన కర్రపత్రాన్ని వైద్య ఆరోగ్య, సచివాలయ అధికారులు తప్పనిసరిగా అందించి అవగాహన -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు సురక్షిత మంచినీరు

సురక్షిత మంచినీటి పతకాలకు మైక్రోఫిల్టర్లను ఏర్పాటు చేసి శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా కృష్ణానది నుండి నేరుగా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రజలకు పంచాయితీ ఉద్యోగులకు సౌకర్యంగా ఉండే విధంగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని పునరుద్ధరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకటేశు, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ జి. నాగరాజు, పంచాయితీరాజ్ ఏఈఈ హరిబాబు, పిఏపిఆర్డి బాలకృష్ణ, జిల్లా మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ అధ్యక్షులు గోపు సత్యన్నారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, తలారి సోమశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచానికే లెనిన్ మార్గదర్శి

విప్లవ సేనాని, సమ సమాజ నిర్మాత లెనిన్ ఆశయసాధనకు యువత పాటుపడాలని, నేటి యువతకు లెనిన్ మహాశయుడు ఆదర్శనీడని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండే మార్క్సిజాన్ని అధ్యయనం చేసిన లెనిన్ ప్రపంచంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు దేశాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. ప్రజల్లో అంతరాలు లేకుండా సమసమాజాన్ని నిర్మించిన యోధుడు లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, కోటేశ్వరరావు, వెంకట్రావు, సాయి, పవన్, శ్రీను, వెంకటేశ్వర్లు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ఈ గుంటూరు జిల్లాలో వేలాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొంటూ, పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చే విధంగా గుంటూరు జిల్లా ఏఐటీయూసీ నాయకత్వం బాధ్యత వహించాలని వారు కోరారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదాన్ని కాంక్షిస్తూ ఈనెల 25వ తేదీన విజయవాడలో జరగబోతున్నటువంటి రాష్ట్రవ్యాప్త కార్మిక సదస్సును జయప్రదం చేయాలని, సదస్సు నిర్ణయాల మేరకు సమ్మె విజయవంతంలో భాగస్వామ్యం అవుదామని వారు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ కనీస వేతనం రూ.35వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా మే 5వ తేదీనలి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంలో భాగంగా గుంటూరు జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని గుంటూరు జిల్లాలోని యావత్ కార్మికవర్గం ఆ ధర్నాలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కోట మాలాద్రి, చిన్ని సత్యనారాయణ, ప్రభాకర్, జి సురేష్ బాబు, రావుల అంజిబాబు, మంగ శ్రీను, కోటి వీరాంజనేయులు, దాసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన పనులు వేగవంతం

పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజా, ఆర్డిఓ కె.శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీనివాస మూర్తి, సీఆర్డీఎ, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్లోక్ రూమ్‌లో భారీ సొత్తు

అందులో రూ.9,70,200 నగదు,మరికొన్ని బంగారు,సిల్వర్ వస్తువులు ఉన్నాయి అన్నారు.నిర్వాహుకులను విచారణ చేయగా ఈనెల 10వ తేదీన ఈ బ్యాగ్ తమవద్ద పెట్టారని ఆ సమయంలో తాము రిజిష్టర్‌లో నమోదు చేసి పేరు,ఫోన్ నెంబర్ తెలియజేశారు.ఆ నెంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్చ ఆఫ్ చేసి ఉంది.దాంతో తాము వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఈ తనిఖీల్లో ఆర్పీఎఫ్ సిఐ ఫతే ఆలీ బేగ్, ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్‌లాల్ నాయక్ పూర్తి సహకారంతో పాటు లియో అనే రైల్వే డాగ్ సేవలు శ్లాఘనీయం అని కొనియాడారు.

దోమల నివారణకు చర్యలు

కల్పించాలన్నారు. దేశ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యానికి ముందే మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. ఈ వ్యాధులు దోమల ద్వారానే వ్యాపిస్తాయని ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో డెంగ్యూ, రూరల్ ప్రాంతాల్లో మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నీటి నిల్వలను గుర్తించి నిర్మూలించాలన్నారు. ఇంటి పరిసరాల్లోని పనికిరాని డబ్బాలు, తొట్లు, కూలర్లు, టైర్లు, కొబ్బరిబొండాల్లో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. వర్షాకాలానికి ముందే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖాధికారులు మేజర్ ఇరిగేషన్ స్మాల్ నీటి నిల్వలను గుర్తించి వాటి నిర్మూలించాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు మైక్ ద్వారా దోమల నివారణకు అవగాహన కల్పించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని రైల్వే శాఖకు చెందిన స్థల పరిసరాలు, వాంబేకాలనీలో నీటి నిల్వ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, ఫ్రైడే డ్రైడేలో అన్ని శాఖలు పాల్గొన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమీషనర్ ధ్యానచంద్ర, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, ఏడిఎంహెచ్‌వో డా.ఉషారాణి, మలేరియా అధికారి మోతిబాబు, డిపివో లావణ్యకుమారి పాల్గొన్నారు.

శిక్షణను సర్వే అధికారులు సద్వినియోగం చేసుకోవాలి

సర్వే ఆఫ్ ఇండియాతో అందిస్తున్న నేషనల్ జియో గ్రాఫికల్ ప్రాజెక్టు శిక్షణను సర్వే అధికారులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహం అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం నేషనల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా జిల్లా సర్వే అధికారులకు నిర్వహిస్తున్న నేషనల్ జియో గ్రాఫికల్ ప్రాజెక్టు శిక్షణకు డిఆర్‌వో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదర్భంగా ఆయన మట్లాడుతూ జియోగ్రాఫికల్ సర్వేలో మార్పులు చేర్పులకు వీలుకల్పించే విధంగా నిర్వహిస్తున్న శిక్షణలో సర్వే అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. నూతన గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కాలనీలను చేర్చడం, ప్రస్తుతం ఉన్న వాటిలో మార్పులు చేర్పులకు శిక్షణ ద్వారా అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి తివిక్రమరావు, మండల సర్వేయర్లు, ఆర్ఐలు, అసిస్టెంట్ స్టాటిటికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మే 4వ తేదీన నిర్వహించే నీట్ పరీక్షకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై కలెక్టర్ స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పరీక్షకు సుమారు13వేల మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారన్నారు. పరీక్ష నిర్వహణకు నగరంలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని, పరీక్షను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తాగునీటికు ఇబ్బంది లేకుండా చూడాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ముందస్తు పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఈవో సుబ్బారావు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ అదిశేషశర్మ, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్‌తో స్పార్ష్ సీసీటీవీ

విశాలాంధ్ర-విజయవాడ: ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్ లేని సీసీటీవీ విక్రయాలుకి ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్ తప్పనిసరి చేయడంతో స్పార్ష్ సీసీటీవీ అన్ని విధాలుగా ముందుందని స్పార్ష్ సీసీ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ సెహగల్ వెల్లడించారు సీసీటీవీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ సెక్యూరిట సొల్యూషన్స్ యొక్క మార్గదర్శక భారతీయ తయారీదారు అయిన స్పార్ష్, ఏప్రిల్ 9 నుంచి ప్రభుత్వ నిబంధనల అమలు తర్వాత, అత్యంత విస్తృతమైన శ్రేణి సీసీటీవీ ఉత్పత్తులకు ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్ (ప్రామాణిక పరీక్ష మరియు నాణ్యత ధృవీకరణ) సాధించిన మొదటి భారతీయ సంస్థగా నేడు భారత మార్కెట్లో తన నిబద్ధత చాటుకుందన్నారు. ఇది ఇప్పుడు భారతదేశంలో విక్రయించబడే అన్ని ఐపి సీసీటీవీ కెమెరాలకు ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్‌ను తప్పనిసరి చేస్తుందన్నారు.ఈ ముఖ్యమైన విజయం నాణ్యత, భద్రత మరియు "ఆత్మనిర్భర్ భారత్" చొరవ పట్ల స్పార్ష్ యొక్క ప్రారంభ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఇప్పుడు అన్ని సీసీటీవీ కెమెరాలు చట్టబద్ధమైన అమ్మకాలకు ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్ పొందాలని కోరినప్పటికీ, స్పార్ష్ యొక్క చురుకైన విధానం దాని భాగస్వాములు మరియు కస్టమర్‌లు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా సర్టిఫైడ్ సొల్యూషన్‌ల యొక్క విస్తృత పోర్ట్‌ఫోలియోను అందించే మొదటి వ్యక్తిగా నిలిచిందన్నారు. "మా ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో యొక్క సమగ్ర స్పెక్ట్రం కోసం ప్రతిష్టాత్మకమైన ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్‌ను సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి సీసీటీవీ తయారీదారుగా స్పార్ష్ గర్వంగా ఉందన్నారు. ఈ ప్రారంభ ధృవీకరణ స్వదేశీ డిజైన్, కఠినమైన తయారీ మరియు అత్యున్నత జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సురక్షితమైన, అధిక-నాణ్యత నిఘా పరిష్కారాలను అందించడం పట్ల మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. పరిశ్రమ ఈ కీలకమైన కొత్త నిబంధనలకు అనుగుణంగా మారుతున్నందున, స్పార్ష్ భారత మార్కెట్‌కు సులభంగా అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి సర్టిఫైడ్ ఉత్పత్తులను అందిస్తుంది. అని తెలిపారు.

జీతాలు ఇచ్చేందుకు కృషి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

కమిషనర్‌కు కార్మికుల ధన్యవాదాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సాంకేతిక కారణాలతో మార్చి నెల జీతాలు నేటి వరకు అందని అప్కాస్ కార్మికుల కష్టాలను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన తక్షణం స్పందించి జీతాలు అందేందుకు కృషి చేసినందుకు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్టీరియల్ అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ చలం, దారా రాంబాబు, రత్నం, శ్రీనివాసరావు, పుష్ప, వెహికల్ డిపో కార్మికులు మంగళవారం వీఎంసీ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీతాలపై ఆధారపడి జీవిస్తున్న అప్కాస్ కార్మికులకు ప్రతి నెల ఆలస్యం కాకుండా జీతాలు చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కే 100, వైట్ టాప్ రోడ్ ప్రాజెక్టులను పరిశీలించిన కార్పొరేటర్లు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కార్పొరేటర్లు విజ్ఞాన యాత్రలో భాగంగా మండళవారం బృహత్ బెంగళూరు మహానగర పాలికే(గ్రేటర్ బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్)లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేశారు. బీబీఎంసీలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విజయవాడ కార్పొరేటర్లకు ఆహ్వానం పలికిన బిబియంసి చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ గ్రేటర్ బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సవాళ్లు, కార్పొరేషన్ స్థితి గతులను వివరించారు. ముందుగా ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లను పరిచయం చేస్తూ, విజయవాడ నగరపాలక సంస్థ యొక్క అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలను వారికీ వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ మాట్లాడుతూ 225 చదనపు కిలోమీటర్లతో మొదలైన బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 700 చదనపు

కిలోమీటర్ల విస్తర్ణం, కొట్టి నలభై ఒక్క లక్షల జనాభాతో 8 జోన్‌లతో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీశైలజరెడ్డి, వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మిడి వెంకటేశ్వరావు, కార్పొరేటర్ బుల్లా విజయకుమార్ బీబీఎంసీ చీఫ్ కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు.

కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తే సమ్మెకు దిగుతాం

విశాలాంధ్ర, మచిలీపట్నం : కృష్ణాజిల్లా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు మచిలీపట్నం డిసిహెచ్ఎస్ శేషుకుమార్, మచిలీపట్నం సర్వేజనా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆశాలతాలకు ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ వర్కర్లు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లాలోని ఫస్ట్ ఆబ్జెక్ట్ కాంట్రాక్టర్ 15 నెలలు పిఎఫ్‌లు, మూడు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయని ఆయన తెలిపారు. కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, గుడివాడ, అవనిగడ్డ, నూజివీడు, పిఎఫ్ నెంబర్లు కూడా కొంత మందికి జీతాలు అందజేయలేదని, పీఎఫ్ లు కట్టిన ఎకౌంట్లో అమౌంట్ చూపించడం లేదని అలాగే జిల్లా వ్యాప్తంగా వర్కర్లు కూడా ఆవేదన వ్యక్తపరుస్తున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్ట్ వర్క్ సంబంధించిన పిఎఫ్ లు కట్టామని దొంగ లెక్కలు చూపిస్తున్న కాంట్రాక్టర్లు వర్కర్లను మోసం చేస్తున్నారని ఈ విషయంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ వర్కర్స్ అందరికీ కూడా తక్షణమే న్యాయం చేయాలని ఆయన కోరారు. మాకు కాంట్రాక్టర్ ద్వారా రావాల్సిన బకాయిలు ఏవైతే ఉన్నావో వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షములో జిల్లా ఏఐటి యు సి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ విప్లవ సారథి లెనిన్

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర-గన్నవరం : ప్రధమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత అక్టోబర్ విప్లవ సారథి విఐ లెనిన్ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు కొనియాడారు. మంగళవారం గన్నవరం చింతపల్లి పాపారావు (సీపీఐ భవనంలో) లెనిన్ 155వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమాన్ని ముందుండి నడిపించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి కార్మిక రాజ్యంగా పునాదులు వేశారని, రష్యాలో సోషలిస్టు సమాజాన్ని పునాదులు వేశారని అన్నారు. పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మికవర్గాన్ని నిర్మించి విప్లవంతో అధికారం చేపట్టిన లెనిన్ అన్నారు. నేటి యువత ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద జోషి, కట్టవరపు విజయా రావు, సభ్యులు సూరిబాబు వెంకటేశ్వరరావు, రేమల్లి రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

విజయవాడలో అంతర్ జిల్లా ఈ-బైక్ చోరీ ముఠా అరెస్టు

-ముగ్గురు వ్యక్తులను అరెస్టు, రూ.10 లక్షల విలువైన 22 బైక్‌లను స్వాధీనం చేసుకున్న మాచవరం పోలీసులు

- విజయవాడ సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదరరావు

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్ : ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో విజయవాడ సెంట్రల్ జోన్ పరిధిలోని మాచవరం పోలీసులు మంగళవారం ఎలక్ట్రిక్ బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠాను అరెస్టు చేశారు. గుణదలలోని ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలో నిత్యం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి రెండు ఎలక్ట్రిక్ బైక్‌లపై తప్పించుకు వెళ్లేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితులను మాచవరం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది. విచారణలో మగ్గురు నిందితులు ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, తాడేపల్లి, విజయవాడ తదితర నగరాల్లో గత ఐదు నెలలుగా 22 ఎలక్ట్రిక్ బైక్‌లను దొంగిలించినట్లు అంగీకరించారు. దీంతో ముఠాకు చెందిన పశ్చిమగోదావరి భీమవరానికి చెందిన షేక్ భాషా, ఉండికి చెందిన జక్కంశెట్టి దుర్గాప్రసాద్, విజయవాడ వాంబే కాలనీకి చెందిన సయ్యద్ యూసుఫ్‌ను మంగళవారం అరెస్టు చేఆరు. వారి నుంచి చోరీకి గురైన రూ. 10 లక్షల విలువైన 22 ఈ-బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాచవరం పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ ఏసీపీ డీ దామోదరరావు నిందితులను మీడియా ముందుకు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నగరంలో చోరీకి గురైన ఈ-బైక్‌ల కేసులపై పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు, ఇన్‌చార్జి డీసీపీ కేజీవీ సరిత ఆదేశాల మేరకు మాచవరం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ గురుప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ఈ ముగ్గురు అనుమానాస్పదంగా కనిపిచండంతో అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో ఈ-బైక్‌ల చోరీ వ్యవహారం రట్టయిందన్నారు. ముఠా ప్రధాన సూత్రధారి షేక్ భాషా ఐదో తరగతి వరకు చదువుకు గతంలో కారు డ్రైవర్‌గా పని చేశారు. అనంతరం సొంతంగా బైక్ మెకానిక్ షాపు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దానిపై వచ్చే ఆదాయం చాలకపోవడంతో ఆర్థిక ప్రయోజనాల కోసం నేరాలకు పాల్పడ్డాడని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో అతను యూసుఫ్, దుర్గా ప్రసాద్‌లతో కలిసి ఒక బృందాన్ని ఏర్పాటు చేశాడని తెలిపారు. ఈ ముఠా క్రమపద్ధతిలో ఎలక్ట్రిక్ బైక్‌లను లక్ష్యంగా చేసుకుని పలు జిల్లాల్లో చోరీలకు పాల్పడినట్లు వివరించారు. అనంతరం అంతర్ జిల్లా ఈ-బైక్ చోరీ ముఠాను విజయవంతంగా అరెస్టు చేసిన మాచవరం ఇన్‌స్పెక్టర్ సిహెచ్ గురుప్రకాష్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎవి శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుళ్లు సిహెచ్ రమేష్, ఎం సుభాష్ కుమార్, ఎ తరుణ్ కుమార్ వర్మలను సెంట్రల్ జోన్ ఎసిపి దామోదరరావు అభినందించారు.

లిబరేషన్ పార్టీ నాయకులు శేషగిరి మృతి

-ఎయిమ్స్ కు శరీర దానం

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు విశ్రాంత అధ్యాపకులు ఆరేపల్లి శేషగిరిరావు (69) బ్రెయిన్ సంబంధ అనారోగ్యంతో మొఘల్‌రాజపురంలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. మృతదేహాన్ని గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సందర్శనార్థం ఉంచి సంతాప సభ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని ఎయిమ్స్‌కు దేహాన్ని వైద్య విద్య పరిశోధన నిమిత్తం అందజేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య నాగమణి మహిళా సంఘం రాష్ట్ర నాయకులుగా బాధ్యతల్లో ఉన్నారు. శేషగిరి గాంధీనగర్‌లోని ఎస్‌కేపివి హిందూ హైస్కూల్‌లో తెలుగు భాష అధ్యాపకులుగా చేశారు. లిబరేషన్ పార్టీ కృష్ణాజిల్లాలో వ్యవస్థాపకుల్లో ఆయన పాత్ర చాలా ప్రాధాన్యమైనది. ఆయనతో పాటు అప్పటికే పార్టీ నాయకులుగా ఉన్న నరసరాజు, పత్తిపాటి సత్యనారాయణ మరికొందరిని కేంద్రీకరించి రాష్ట్రంలో విజయవాడ బలమైన కేంద్రంగా రూపుదిద్దటంలో పార్టీ తీవ్రంగా కృషి చేసింది. దానిలో శేషగిరి మాస్టారి కృషి మర్చిపోలేనిది. ఆగిరిపల్లి మార్కండేయ ఓరియంటల్ కళాశాలలో ఉన్నత విద్య చదువుతున్నప్పుడే విప్లవ భావజాలంతో సిపిఐ ఎంఎల్ పార్టీ వైపుఆకర్షించబడ్డారు. ఆనాటి నుండి ఈనాటి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం తీవ్రంగా కృషిచేసారు. ఒకవైపు టీచరుగా ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూనే పార్టీ ప్రధానంగా సాహిత్యం ముద్రణ, పంపిణీ బాధ్యత వహించి సమయపాలనతో కార్యం సిద్ధించే వరకు కృషి చేసే పట్టుదల అయినది. డిటీపి నుంచి ప్రూఫ్ రీడింగ్ వరకు బాధ్యత వహించే వారు.ఆయన నున్నలో ఉన్నప్పుడు కూడా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ శ్రేణులకు ఆశ్రయం కల్పించేవారు. కృష్ణలంక కేంద్రంగా బోల్షివిక్ పత్రిక ప్రింటింగ్ బాధ్యత కోసం అహర్నిశలు కృషి చేశారు. సైక్లో స్టైల్ లో కూడా పత్రికలు తీసి పంపిణీకి సిద్ధం చేశారు. పార్టీ మహాసభ డాక్యుమెంట్స్ ప్రింటింగ్ బాధ్యత ఆయన నెత్తిన వేసుకొని సకాలంలోఅందించేవారు. కరపత్రాల నుండి ప్రతిదీ శేషగిరి చూసుకుంటారనే భరోసా పార్టీకి ఉండేది . విజయవాడలో జరిగిన మహాసభలకు అన్ని బాధ్యతలు కూడా తానే మరి కొందరిని సమీకరించుకుని చేసేవారు. పార్టీ రహస్యంగా ఉన్న దశలో ఆంధ్ర రాష్ట్రంలో విస్తరణ కోసం ఎంతో కృషి చేశారు. సంతాస సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ అధ్యక్షత వహించ గా పోలిట్ బ్యూరో సభ్యులు వీ శంకర్ కేంద్ర కమిటీ తరఫున నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఎన్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి భుగతా బంగార్రావు, సిపిఐ ఎంఎల్ తమిళనాడు రాష్ట్ర నాయకులు భువన,న్యూ డెమోక్రసీ కేంద్ర నాయకులుపీ ప్రసాద్, ఐఎఫ్టియు నాయకులు రామకృష్ణ , మొక్కపాటి సుమతి,పీఓడబ్ల్యూ నాయకురాలు పద్మ, ఏపీ సీఎల్సీ నాయకులు టీ ఆంజనేయులు, ఐలాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏఎస్ఎస్ రాంప్రసాద్, కోయ వెంకటేశ్వర్లు, నాస్తికులు అరుణ కుమార్, వ్యవసాయ కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏగుపాటి అర్జున్ రావు,లిబరేషన్ సంపాదకులు పత్తిపాటి సత్యనారాయణ, రాజులపాటి శ్రీనివాస్, నాగమణి పాల్గొని ప్రసంగించారు. విరసం నాయకులు రివేరా, మన్నవహరి ప్రసాద్ సంతాపం తెలిపారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : ఉపాధి హామీ పథకం కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యద్దనపూడి మధు డిమాండ్ చేశారు. మంగళవారం వక్కలగడ్డలో పర్యటించి ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు రావటంలేదని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలనీ, రోజుకు రూ.600 ఇవ్వాలనీ, పనిముట్లు మరమ్మతులు చేయించుకోవటానికి అదనంగా నిధులు మంజూరు చేయాలన్నారు. మస్టర్ విధానం పాత పద్ధతినే అమలు చేయాలనీ, పనిచేసే ప్రాంతంలో టెంట్లు ఏర్పాటుచేయాలనీ, ప్రతి రోజూ మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయాలని కోరారు. మందుల కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకుడు మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర,ఉయ్యూరు : ప్రభుత సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేందుకు రేషన్ కార్డులోని ప్రతిఒక్క స భ్యుడు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఉయ్యూరు ఆర్టీఓ హేలా షారోన్ తె లిపారు. రెవిన్యూ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 20,706 (ఐదేళ్ల కంటే తక్కువ వయ సు ఉన్నవారు, 80ఏళ్లు పైబడినవారు మినహాయించి) రేషన్ కార్డు లబ్దిదారులు ఈ-కేవైసీ చేయించ వలసి ఉందన్నారు. ఈ-కేవైసీ చేయించని వారి పేర్లు సంబంధిత ఎం డీయూ/ రేషన్ షాప్ డీలర్ల వద్ద, పౌర సరఫరాల ఉప తహసీల్దార్లు, తహసీల్దార్ల వద్ద ఉంచబడ్డాయని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం : సీఐ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను అనేక మాధ్యమాలతో ప్రలోభాల గురిచేసి వారి నుండి డబ్బులు కాజేస్తున్నారని సైబర్ నేరాలుపై అప్రమత్తంగా ఉండాలని సీఐ పి వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఉత్వరుల మేరకు నందిగామ ఏసిపి ఆదేశాలతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని 15 బ్యాంకుల అధికారులనీ పిలిపించి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు బ్యాంకుల ద్వారానే ఎక్కువగా జరుగుతూ ఉండటంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ బ్యాంకులు ద్వారా జరిగే ఆర్థిక నేరాలను అరికట్టాలని బ్యాంక్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగిందని అయినప్పటికీ సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతూనే ఉన్నాయని సైబర్ నేరాలను పూర్తిగా నియంత్రించాలి అంటే బ్యాంకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీలకు బ్యాంక్ అధికారులు వచ్చిన ప్రజలకు వారి ప్రవర్తనను అవగాహన చేసుకుని వారి లావాదేవీల వివరాలను తెలుసుకొని అప్పుడు మాత్రమే నగదు బదిలీ చేసే విధంగా సూచన చేయాలని కోరారు. బ్యాంక్ అధికారులు బాధ్యతగా పనిచేస్తే తప్పకుండా సైబర్ నేరాలు కొంతవరకు అదుపు చేయడం జరుగుతుందని అన్నారు.

CHANGE OF NAME

I, **CHEBROLU SHYAM SRI KRISHNA YASASWY (old name), S/o. SRINIVAS** resident of (old addres) DOOR NO:15 -114, SVS NAGAR, MYLAVARAM MANDAL NTR DISTRICT, ANDHRA PRADESH, PIN :521230. Cell: 988 5183208. I HAVE CHANGED MY NAME as **CHEBROLU SYAM SRI KRISHNA YASASWY (New name), S/o. Srinivas,** Door No: 15-76, BANDHGAR Colony, Mylavaram. Ntr dt. AP. 521230, PH. 9885183208.

జగ్గయ్యపేట పురపాలక సంఘం - ఎన్టీఆర్ జిల్లా,
ఇ-ప్రాక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc.No.45/2025/E1/GENERAL FUND, Dt:22.04.2024

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో 17 పనులకు గామ సాధారణ నిధులతో రూ. 52.64 లక్షల తో బోర్ వెల్ మోటార్ , సి.సి. డ్రెయిన్స్ , ఎలక్ట్రికల్ ఆటోస్ రిపేర్స్, GI రూఫ్ రూమ్, గ్రావెల్ రోడ్, ఎంగేజింగ్ JCB , గేటు ఎరేంజ్ మెంట్స్, క్రొత్త ప్రింటర్స్ అండ్ కంప్యూటర్ రిపేర్స్ , స్టోర్ రూమ్, ట్రాక్టర్ హైర్ బేసిస్, రిమూవల్ of వాటర్ వీడ్స్ , 110 mm & 63 HDPE పైప్ లైన్ ఇ-ప్రోక్యూరుమెంటు టెండర్లను కోరబడుచున్నవి .కావున సదరు ఇ-ప్రోక్యూరుమెంటు టెండర్లను ది.23.04.2025వ తేది నుండి ది.29.04.2025వ ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు https:// tender. apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

sd/-
Commissioner
Jaggayyapet Municipality

సమాజాన్ని మార్చిన లెనిన్

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ కార్యాలయం సుంకర వీరభద్ర భవనంలో మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ ఆధ్వర్యంలో విఐ లెనిన్ 155 జయంతిని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్‌మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ లెనినిస్ట్ భావజాలాన్ని ఇంత పెద్ద సమాజాన్ని లోతుగా మార్చగలిగిన మరొక వ్యక్తి చరిత్రలో ఉండకపోవచ్చు అని అన్నారు.

లెనిన్ పరిపాలన ఏడు దశాబ్దాలుగా రష్యాను పాలించిన ప్రభుత్వ వ్యవస్థకు చట్రాన్ని రూపొందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఎస్.కె ఫారూఖ్, పల్లపు మురళి, ఎస్.కె నాగోల్, నరసింహారావు, నవీను, ఆటో యూనియన్ ఉదయ్, రామకృష్ణ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ సివిల్ జడ్జి రాజంపేటకు బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా జిల్లాలోనిమొవ్వ జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి. రాజన్ ఉదయ్ ప్రకాష్ కడప జిల్లాలోని రాజంపేట న్యాయస్థానానికి సివిల్ జడ్జిగా (జూనియర్ డివిజన్)బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు బదిలీ ఉత్తర్వులు అందాయి. 2022వ సంవత్సరంలో మొవ్వ న్యాయస్థానానికి న్యాయ మూర్తిగా ఆయన విచ్చేశారు. కృష్ణా జిల్లాలోనిమొవ్వలో ఏర్పాటుచేసిన ఈ న్యాయస్థానానికి రెండవ న్యాయ మూర్తిగా కొనసాగిపలు న్యాయ సేవలందించారు.

కోర్టు ప్రాంగణం వద్ద మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదులు, ప్రజల అవసరార్థం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంగళవారం రెండవ అదనపు సెషన్స్ జడ్జి కే సత్యానంద్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రారంభించారు. మజ్జిగ స్వీట్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ న్యాయస్థానం వద్దకు నిత్యం వేలాదిమంది వస్తూ ఉంటారని వారి దాహాన్ని తీర్చేందుకు ఐఎఎల్, బిబిఏ ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు.ఐ ఎ ఎల్ రాష్ట ఉప ప్రధాన కార్యదర్శి ఎం ఎ షరీఫ్ బి బి ఎ అధ్యక్షులు ఏకే బాషా మాట్లాడుతూ గత 21 ఏళ్లుగా ప్రతి ఏటా మజ్జిగ మంచి నీళ్ళు అందిస్తూ ఉన్నామని, రెండు నెలల పాటు ప్రతి రోజూ వెయ్యి మందికి పంపిణీ చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట కమిటీ సభ్యులు సుధాకర్ రాజు, పీవీ గిరి ప్రసాద్ , ఈ ఎస్ ప్రసాద్, లంక రామ్మోహన్, గోలి నరసింహారావు, జే వి రావు, బి బి ఎ కార్యదర్శి బి వి రంగారావు, లైబ్రేరియన్ కే త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలోనే అన్నప్రాసన

విశాలాంధ్ర పెదపారుపూడి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని యలమర్రు 4వ నెంబర్ అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. అరుణ్ కుమారి అన్నప్రాసన కార్యక్రమం తన చేతులు మీదగా పుష్టికరమైన ఆహారమును చిన్నారికి తినిపించడం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహారమును సక్రమంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులతోపాటు వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న వేమూరి

విశాలాంధ్ర-నందిగామ:- శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య వారి ధర్మపత్నితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. పట్టణ శివారు అనాసగరంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త ఏక వారాభిషేకం దేవాలయ అర్చకులు హరి సుబ్రహ్మణ్య శాస్త్రి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మహిళా కార్యదర్శి కల్పన, సోషల్ మీడియా కన్వీనర్ రాజా హనుమంతరావు, కరుణా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు...

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-నందిగామ :- విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కటి నేర్చుకునీ ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు మండల పరిధిలోని లింగాలపాడు గ్రామం నందు 4 లక్షల 25 వేల రూపాయల అంచనాతో పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అభివృద్ధి పరచిన క్రీడా మైదానాలను విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం మరియు కూటమి నేతలతో కలసి ఆమె ప్రారంభించి మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం,క్రీడలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తంగిరాల సౌమ్య తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపల పాఠశాలలకు అందుతాయని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్,కూటమి నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఓబీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ప్రభుత్వం ఓబీసీ, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు వలే ఓబీసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు ఓబీసి వర్గానికి చెందిన ప్రధాని మోదీ భాధ్యత తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఓబీసీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీదేవి యాదవ్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్రంలో 63 ప్రభుత్వ శాఖలలో ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ను బలోపేతం చేయడం ద్వారా బీసీ ఉద్యమం ను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.ఓబీసీ ,బీసీ ఉద్యోగుల క్రిమిలేయర్ సీలింగ్ పరిమితిని తక్షణమే రూ 11 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్ సింగ్, విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్,ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.మాధవ రావు,డిఆర్ యూసీసీ సభ్యులు కాకు బాల నారాయణ,మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.అంకమ్మ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : వందలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్న ఆపద్బాంధవుడు చంద్రబాబు అని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో స్థానిక 11వ వార్డుకు చెందిన వాస అనుదీపికకు రూ.60వేలు, గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడుకు చెందిన అశ్వద్ధతి వరసంధ్యకు రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ కి సంబంధించిన ఎల్‌ఓసి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, రాంబాబు, నాయకులు సయ్యద్ జబీన్, షేక్ మౌలాలీ, షేక్ కరీముల్లా, పట్టపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: పేద విద్యార్థినులు ప్రతిభతో ఉన్నత శిఖరాలు అందుకోవాలి ఎస్సీ కళాశాల బాలికల హాస్టల్ టాపర్స్ కు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సత్కారం చేశారు పేద విద్యార్థినులు ప్రతిభతో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళవారం అవనిగడ్డ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం ఇంటర్ విద్యార్థినులను ఎమ్మెల్యే తమ కార్యాలయంలో సత్కరించారు. ఇంటర్ సెకండియర్ ఫలితాలలో ఎంపీసీ విద్యార్థిని నాయుడు శ్యాంలీల 968/1000 మార్కులు, బైపీసీ విద్యార్థిని కైతేపల్లి మేఘన సంధ్య 954/1000 మార్కులు, ఆరేవరపు సాయి నవ్యశ్రీ ఫస్టియర్ ఎంపీసీలో 420/470 మార్కులు సాధించగా వారిని ఎమ్మెల్యే సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు. బైపీసీలో జిల్లాలో సెకండ్, అవనిగడ్డ కళాశాల ఫస్ట్ సాధించిన కైతేపల్లి మేఘన సంధ్యను అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన హాస్టల్ వార్డెన్ మంగమ్మను సత్కరించారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థినుల కోసం పాఠశాలలు, కళాశాలల్లో ఉత్తమ విద్యాబోధనతో పాటు వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, చక్కని సౌకర్యాలు అందిస్తోందని తెలిపారు. ఈ వసతి గృహంలో ఉన్న సెకండియర్ విద్యార్థినులు నూరు శాతం ఉత్తీర్ణులు కావటం, ఎనిమిది మంది 800 లకు పైగా మార్కులు సాధించారని అన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ఎం.మంగమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జెడ్పీ పాఠశాల పదవ తరగతి (2024-25) వృత్తి విద్యాకోర్సుల విద్యార్థులకు రెండు వారాలపాటు నిర్వహించిన ఇంటర్న్ షిప్ శిక్షణా తరగతుల సర్టిఫికెట్లను మంగళవారం అందజేశారు, ఆ పాఠశాలలోని 20 మంది విద్యార్థులు మొవ్వ-1వ సచివాలయంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే, కంప్యూటర్, వ్యవసాయం తదితర అంశాలపై ఆ విద్యార్థులకు శిక్షణ తరగతులుఈనెల3వతారీకు నుంచి16వతారీకువరకు జరిగాయి. శిక్షణ పొందినవీరికి మొవ్వ-1 సచివాలయ వీఆర్వో పి నాగమల్లేశ్వరి, గ్రేడ్ 5 కార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతలుతో కొనసాగుతున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అవనిగడ్డ నాగమహేష్‌లు సర్టిఫికెట్లు ఇచ్చారు. కార్యక్రమంలో వృత్తివిద్య కోర్సుల ఉపాధ్యాయురాలు వి. సునీత పాల్గొన్నారు.

విస్సన్నపేట ఈవోగా స్వాతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారిగా డి.స్వాతి మంగళవారం నుంచి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే పంచాయతీలో ఉద్యోగిగా ఉన్న ఈమె కొద్దిరోజుల క్రితం గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతిపై నరసాపురం గ్రామంలో బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కార్యనిర్వహణాధికారి హరికృష్ణకుమార్ అనారోగ్య కారణాలతో సెలవులో ఉండటంతో ఆమెకు అధికారులు ఇన్‌చార్జి అధికారిణిగా బాధ్యతలు అప్పగించారు.

నెహ్రూనికేతన్‌కు ర్యాంకుల పంట

విశాలాంధ్ర- తెనాలి: జాతీ య, రాష్ట్ర స్థాయిలో పలు ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్‌కు చెందిన మొత్తం 78 మంది అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మెడల్స్, ధ్రువ పత్రాలను పొందారు. నిర్వాహకులు పంపిన జ్ఞాపికలు, పతకాలు, ధ్రువపత్రాలను నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి మంగళ వారం పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు అందించి అభినందించారు. ఈ నేపథ్యంలో మురళీకాంత్ మాట్లా డుతూ పాఠ్యాంశాలు, పాఠశాలలో జరిగే పోటీపరీక్షల లోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఒలంపియా డ్‌లో కూడా నెహ్రూనికేతన్ బాలబాలికలు విజేతలుగా నిలిచి తెనాలికి గర్వకారణంగా ప్రశంసలందుకుంటున్నా రని అన్నారు. పిల్లలు బట్టీ విధానానికి స్వస్తి పలికి సృజనాత్మకతే తమ ఆస్తిగా మార్చుకుని, ఆలోచనా శక్తి పెంపొందించుకోవడానికి ఇటువంటి ఒలంపియాడ్స్ దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర-పొన్నూరు : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీన జరగను న్నట్లు మండల అభివృద్ధి అధికారి జి.చంద్రశేఖరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ భవనం పద్మలీల ఆధ్వర్యంలో ఈ సర్వసభ్య సమావేశం జరుగునని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో పాటు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, సర్పంచులు, ఎంపీటీసీలు ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- మంగళగిరి: ఆచార్య నాగా ర్జున విశ్వవిద్యా లయంలోని ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన మొదటి సెమిస్టర్ 1/4 ఫలితాలను వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆల పాటి శివప్రసాదరావు మంగళవారం విడుదల చేశారు. ఎంబీఏ, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ పునః మూల్యం కన ఫలితాలను సైతం మంగళవారమే విడుదల చేసినట్లు శివప్రసాద్ వెల్లడించారు. బీటెక్ 4/1, 4/4 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను బుధవారం విడుదల చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆచార్య నాగా ర్జున విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద్ మంగళవారం తెలియ జేశారు. పరీక్ష ఫలితాలను వర్సిటీ అధికారిక వెబ్సైట్ లో పొందుపరిచామని విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

లెనిన్ ఆశయం అజేయం: బొల్లిముంత

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచంలో తొలి సోషలిస్టు రాజ్య నిర్మాత, ప్రపంచ ప్రజల శ్రామిక నాయకుడు కామ్రేడ్ లెనిన్ అని ఇస్కఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ చెప్పారు. తెనాలి, గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ సమావేశ హాలులో ఇస్కఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ప్రపంచ నేత వ్లదిమీర్ ఇల్యిచ్ ఉల్యనోవ్ లెనిన్ 155వ జయంతి సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లా డారు. లెనిన్ ఏప్రిల్ 22వ తేదీ జన్మించారని ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక జనం ఉత్సవాలుగా జరుపుకుం టారని చెప్పారు. సామ్రాజ్యవాద పతనం, సోషలిస్టు విజ యం అనే నూతనాధ్యాయాన్ని ప్రపంచ చరిత్రలో ప్రారం భించిన మొదటి మార్క్సిస్టు లెనిన్ అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల మధ్య ఏమి చేయాలో ఎలా చేయాలో నేర్పిన గొప్ప మార్గదర్శి లెనిన్ అన్నారు. సామ్రాజ్యవాదాన్ని మత వ్యవస్థలను ఎదిరించి సోషలిజాన్ని సాధించిన మహోన్నతుడు లెనిన్ అన్నారు. నూతన సోషలిస్టు రాజ్యం ఏర్పడిన మొదటి రోజునుండి యుద్ధం మానవజాతి పట్ల మహానేరం, సకల దేశాల శాంతి సౌహార్ధాలే సోషలిస్టు విదేశాంగ నీతి అని ప్రకటించి ప్రపంచ శాంతికి పరిరక్షకునిగా నిలిచిన శాంతి సైనికుడు లెనిన్ అన్నారు. స్వాతంత్ర్యం అన్నా విప్లవం అన్నా రాజ్యాధికారం చేతులు మారడం కాదు ప్రజల కోసమే రాజ్యం కావాలి, ఆ లక్ష్యంతో విప్లవం విజయవంతమైన తొలి దేశాలల్లోనే ఎలాంటి నష్టపరిహారం లేకుండా భూమి మీద ఉత్పత్తి పంపకం మీదచ యాజమాన్యపు హక్కులని తొలగించి భూమి సంపదలు యావత్తు ప్రజలకి, ప్రభుత్వానికి దేశంలో పుట్టిన వ్యక్తికి తిండి, బట్ట, విద్య, ఉద్యోగం గ్యారంటీ చేసే బాధ్యత ప్రభుత్వానిదే అంటూ నూతన రాజ్యాంగాన్ని సృష్టించి మానవ మేధస్సు, విజ్ఞానం, సర్వం ప్రజల శ్రేయస్సు కోసమేనని చెప్పిన ప్రథమ వ్యక్తి లెనిన్ అన్నారు. లెనిన్ ప్రపంచానికే ఆశాజ్యోతి వెలిగించిన మానవతావాది అన్నారు. అరసం జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి బెనహర్ మాట్లాడుతూ చిననాటి నుండి తమ జాతి విముక్తి కోసం జరిపిన మార్గాన్వేషణలో మార్క్సిజం వెలుగు చూపింది. ఆనాటికది ఊహా, కార్మికవర్గం దృష్టిలో ఆ మార్క్సిజం మీద విశ్వాసం కలిగించుకుని, పెంచుకుని ఆ స్వప్నాన్ని సత్యంగా మార్చేందుకు కంకణం కట్టినవారు లెనిన్ అన్నారు. ఎర్రజెండా ఎత్తి కార్మిక కర్షక జనంతో కలసి పాత దోపిడీ సమాజం మీద తిరుగుబాటు సాగించారన్నారు. ఇస్కఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు లెనిన్ జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో శ్రీదేవి, నాగమణి, గరికపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నింటా అగ్రగామిగా ఏఎన్‌యూ

విశాలాంధ్ర-మంగళగిరి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అన్నింటా అగ్రగామిగా విశిష్ట విద్యాభ్యాసాన్ని అందిస్తుందని ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మాజీ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఏఎన్‌యు లోని పీజీ కోర్సుల పై సిద్ధార్థ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలలో వర్సిటీ ముందంజలో ఉందని విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. విద్య ఉపాధి అవకాశాలలో సముచిత స్థానంలో వర్సిటీ ఉందని ఆయన తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో అధ్యాపకులు విలువలతో కూడిన విద్య, ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నా రని వర్సిటీ అందిస్తున్న కోర్సులను, విద్యా అవకాశాలను విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆచార్య ఎమ్ త్రిమూర్తి రావు వర్సిటీ ప్రగతిని సోదాహరణం గా వివరించారు. ఆచార్య తులసీదాసు మాట్లాడుతూ వర్సిటీలో విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకుంటున్న ప్రాణాళికలను వివరించారు.ఆచార్య రెహమాన్ మాట్లాడుతూ పర్యాటక రంగం లో వర్సిటీ అందిస్తున్న విద్యా కోర్సుల విశిష్టతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-తాడికొండ: వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో తాగునీరు, పారిశుధ్యం పై దృష్టి సారించాలని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయావరణలో మంగళవారం తుళ్లూరు, తాడికొండ మండలాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తాగునీరు, పారిశుధ్యం పై అలస త్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, తాసిల్దార్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పొట్టకూటి కోసం బీహార్ రాష్ట్రం నుంచి గుంటూరు వచ్చిన అహ్మద్ అలీ భవన నిర్మాణ పనుల్లో ఉండగా క్రేన్‌లో పడి పూర్తిగా తెగిపడిన కుడి చేతికి శస్త్ర చికిత్స చేసి అతికించినట్లు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ పినపాటి కృష్ణశ్రవంత్ పేర్కొ న్నారు. స్థానిక గుంటూరువారితోటలో ఉన్న ఆదిత్య హాస్పిటల్ నందు డాక్టర్ కృష్ణ శ్రవంత్ విజయవంతమైన శస్త్ర చికిత్స వివరాలు మీడియాకు మంగళ వారం వివరించారు. నిర్మాణ రంగం లో పని చేస్తున్న అహ్మద్ అలీ దురదృ ష్టవ శాత్తు క్రేన్‌లో తన కుడి చేయి మోచేతి వరకు తెగిపోయింది. దీంతో అక్కడి వారు తెగిపోయిన చేతిని ఓ సంచిలో పెట్టకుని గుంటూరువారి తోటలో ఉన్న ఆదిత్య మల్టిస్పెషాలిటీ హాస్పిటల్‌కు వచ్చారు. అయితే అతి తక్కువ సమయంలో తెగిపోయిన చేతిని తీసుకుని రావటంతో దానిని తిరిగి అతికించే ఆపరేషన్ చేయా లని డాక్టర్ కృష్ణ శ్రవంత్ నిర్ణయిం చారు. దీంతో నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు బిందేష్ సాయాన్ని తీసుకుని శస్త్ర చికిత్స చేయాలని నిర్ణ యించు కున్నట్లు తెలిపారు. నలుగురు వైద్యుల బృందంతో సుమారు 8 గంటల పాటు శ్రమించి పూర్తిగా తెగి పోయిన కుడి చేతిని విజయవంతంగా శస్త్ర చికిత్స చేసినట్లు పేర్కొన్నారు. సర్జరీ తరువాత ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చర్మాన్ని అతికించి నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పేషంట్ అహ్మద్ అలీ తన చేతి వేళ్లను కదలిస్తున్నారని, ఈ క్రమంలో కొన్ని నెలలు పాటు ఫిజియోథెరపీ చేయించటం ద్వారా చేయి సాధారణ స్థితికి రావటం జరు గుతుందన్నారు. అదేవిధంగా యడ్ల పాడు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కూడా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో వచ్చిన ఆ పేషంట్‌కు వెంటనే శస్త్ర చికిత్స చేసి కోలుకునేలా చేసినట్లు చెప్పారు. డాక్టర్ బిందేష్ మాట్లాడుతూ ఏదైనా యాక్సిడెంట్ జరిగితే.. ఆ యాక్సిడెంట్‌లో చేతులు, కాళ్లు, వేళ్లు కట్ అయితే వాటిని సెలైన్ బాటిల్‌లో లేదా ఐస్ ప్యాక్‌లో భద్ర పరచి వెంటనే ఆసుపత్రికి తీసుకురా గలిగితే కట్ అయిన ఆ భాగాలను యథావిధిగా అతికించవచ్చన్నారు. అధునాతన వైద్య పరికరాలు ఉప యోగించి అలీకి శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. రోగి పూర్తిగా కోలుకున్నాడ న్నారు. వైద్యులకు పేషంట్ అహ్మద్ అలీ ధన్యవాదాలు తెలిపాడు. డాక్టర్ యోగి చాగంటి, డాక్టర్ ఎస్.శిరీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

దళితుల సాంఘిక బహిష్కరణ దుర్మార్గం

విశాలాంధ్ర-తెనాలి : పిఠాపురం నియో జకవర్గం మల్లం గ్రామంలో జరిగిన సాంఘిక బహిష్కర ణను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్య వేదిక సేవా ట్రస్టు తీవ్రంగా ఖండించిందని అధ్యక్షులు అక్కిదాసు కిరణ్‌కుమార్ మంగళవారం విలేకర్ల సమావేశంలో మట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి మనకు సుమారుగా 80 సంవత్సరాలు అయినప్పటికి ఈ విధంగా దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం చాలా దుర్మార్గపు చర్య అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా బాధ్యత వహించాలని విద్యుత్ ఘాతంతో చనిపోయిన బాధిత కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో షేక్ దుబాయ్ బాబు, కనపర్తి సతీష్ కుమార్, తులసి, అనిల్, రాజేష్, రవిచంద్ర, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాంస్కృతికోత్సవాలు

విశాలాంధ్ర- తెనాలి : చదలవాడ గ్రామం లో గత వారం రోజు లుగా శ్రీ సీతారా మమందిరం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతికోత్సవాలు మంగళవారం ముగిసాయి. అత్తోటకు చెందిన వై.అప్పయ్య చెక్కభజన బృందం వారు ప్రదర్శించిన చెక్క భజన విన్యాసాలు అద్భుతం ప్రేక్షకులను అలరిం చాయి. 30 మంది మహిళలు 10 మంది పురుషుల దళం ఆధ్యాత్మిక దేశభక్తి జానపద గేయాలతో చెక్కభజ నలు నిర్వహించారు. ప్రజల నుండి కరతాళధ్వనులను స్వీకరించారు. వారు గానం చేసిన పాటలను మరల మరల కావాలని ప్రేక్షకులు కోరారు. ఈ సందర్భంగా సీతారామమందిరం కార్యదర్శి గరికపాటి నరేంద్ర కుమార్, బొల్లిముంత వీరయ్య, గ్రామ సర్పంచ్ రమేష్, బొల్లిముంత కృష్ణ, తాళాల భజన బృందం వారు, భజన గురువు అప్పయ్యను మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ పరిపాలక బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు అమృతం

విశాలాంధ్ర-ఈపూరు: తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యంతో పాటు అమృతంలా పని చేస్తాయని సిడిపిఓ బి.అరుణ అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధి లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో 7వ పోషణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అరుణ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో వివిధ వ్యాధులను దూరం చేయవచ్చునని, గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని అలాగే ఆకుకూరలు, కాయకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచనలిచ్చారు. ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సీతాకుమారి, మహబూబ్, చౌడేశ్వరి, వెంకటమ్మ, బెంజమ్మ, అంగన్వాడీ ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పోలేరమ్మ తిరునాళ్ల

విశాలాంధ్ర-యడ్లపాడు: మైదవోలు గ్రామంలో మంగళవారం వేకువజాము నుంచే గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మ వారి వార్షిక తిరునాళ్ల మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. తెల్లవారుజా ము నుంచి భక్తులు గుడి వద్దకు తరలివచ్చి పొంగళ్ళు పొంగించి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. మైదవోలు, లింగారావుపాలెం గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. ప్రత్యేక అలంకారంలో ముస్తాబైన పోలేరమ్మ ఆలయం, అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు భక్తి పారవశ్యాన్ని కలిగిస్తోంది. ప్రభల విద్యుత్ కాంతుల్లో అమ్మవారి ఆలయ ప్రాంగణం వెలుగులతో నిండిపోయింది. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మహాలక్ష్మి చెట్టు తొలగింపు

విశాలాంధ్ర-యడ్లపాడు: మేదర వీధిలో గల రెండు శతాబ్దాల పురాతన వృక్షం ఇటీవల ఆక స్మాత్తుగా నేలకొరి గింది. స్థానికులు ఈ వృక్షాన్ని మహాలక్ష్మి అమ్మవారి ఆరాధన స్థలంగా భావిస్తూ, సంవత్సరాలుగా నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. చెట్టు కూలిన తరువాత వెంటనే తొలగించక, మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ చెట్టు నుండి తీసిన భాగాలను జూన్ 5న జగ్గాపురం గ్రామంలో జరగనున్న బొడ్డు రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా నిర్వహించే హోమాల్లో ఉపయోగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

మునగాకుతో రక్తహీనత దూరం

విశాలాంధ్ర-కారంపూడి: ఒప్పిచర్ల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవం సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమాదేవి పాల్గొన్నారు. బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత దూరం చేయవచ్చని సూచించారు. రక్తహీనతను దూరం చేసే మునగాకు కరివేపాకు కలిపిన కారంపొడి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఎన్. నాగేంద్రమ్మ, జె మంగమ్మ, బి దీన కుమారి, సిహెచ్ వరలక్ష్మి, ఎన్ సత్యవతి, సిహెచ్ సామ్రాజ్యం, గర్భవతులు బాలికలు పిల్లల పాల్గొన్నారు.

మోడల్ పంచాయతీ జాబితాలో
కారంపూడి, రెంటచింతల

విశాలాంధ్ర-కారంపూడి: రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు జాబి తాను సిద్ధం చేసిందని పల్నా డు జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి మంగళవారం కారంపూడి మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జాబితాలో మాచర్ల నియోజకవర్గం నుండి కారంపూడి, రెంటచింతల పంచాయతీలు ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో ఉన్నాయని తెలిపారు. మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో పంచాయతీని సందర్శించి ఇక్కడ ఏర్పాట్లు పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. సిబ్బంది,తడి చెత్త, పొడి చెత్త కేంద్రాల పనితీరు, పారిశుధ్య పరిరక్షణ, అభివృద్ధి పనులపై పంచాయతీ అధికారులతో సమీక్షా నిర్వహించి తడి చెత్త, పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి విడత పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా కారంపూడి, రెంటచింతల పంచాయతీలలో త్వరలో మోడల్ పంచాయతీ కార్యక్రమాలు అమలులోకి వస్తాయని ఆయన అన్నారు. డి.పి.ఓ వెంట ఎంపీడీఓ గంట. శ్రీనివాసరెడ్డి, కారంపూడి పంచాయతీ కార్యదర్శి ఇంచార్జి మండల పంచాయతీ విస్తరణ అధికారి కాసిన్య నాయక్, పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నాయకుడు హఠాన్మరణం

విశాలాంధ్ర-దాచేపల్లి : యూటీఎఫ్ పల్నాడు జిల్లా విభాగం సీనియరు నాయకుడు పప్పుల సత్యానందరావు (55) హఠాన్మరణానికి గురయ్యారు. దాచేపల్లి నగర పంచాయతీ నారాయణ పురానికి చెందిన పప్పుల సత్యాం దరావు దంపతులు నరసరావుపేటలో ఉపాధ్యాయులుగా చేస్తున్నారు. అయితే సత్యానందరావు సోమవారం అక్కడే ఇంటి వద్ద మృతి చెందారు. దాంతో మృతదేహాన్ని స్వగ్రా మం నారాయణపురానికి తీసుకువచ్చారు. ఇరికేపల్లి తదితర గ్రామాల్లో ఉపాధ్యాయుడుగా చేశారు. ఇక్కడ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా, గౌరవాధ్యక్షుడు గాను, ఆర్థిక కార్యదర్శిగాను చేశారు. జన విజ్ఞాన వేదిక ఉమ్మడి గుంటూ రు జిల్లా కార్యదర్శిగా కూడా చేశారు. నరసరావుపేట యూటీఎఫ్ పట్టణ అధ్యక్షుడుగా చేస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. టీటీడీ పాలకమండలి సభ్యు డు జంగా కృష్ణమూర్తి, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యా యులు, అన్ని పార్టీల నేతలు ఆయన మృతదేహాన్ని సంద ర్శించి నివాళు లర్పించారు. మంగళవారం అంత్యక్రియలు జరిగాయి

ప్రపంచ ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ఏపి మోడల్ స్కూల్, కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరిగింది. వి.రెడ్డిపాలెం ఏపి మోడల్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వాయు కాలుష్యాన్ని అరికట్టి, ప్రాణవాయువుని ఉత్పత్తి చేయడం కోసం మొక్కలు నాటాలని అన్నారు. స్కూల్‌లో భూమికి పూజలు చేసి మొక్కలు నాటారు. అదే విధంగా కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భూమి యొక్క అవశ్య కత గురించి వివరించారు. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలియపరిచారు. పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎనుముల మల్లిఖార్జున రావు, ఆయా పాఠశాలల ఎస్ ఎంసి ఛైర్మన్లు రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వరి పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర-రొంపిచర్ల : వి.రెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దాళ్వా వరి పంట కోత ప్రయోగం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు శివకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు సాగు చేసిన దాళ్వా వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని అన్నారు. వేసవి కాలంలో రైతులు తమ పొలాలను ఖాళీగా ఉండకుండా మెట్ట పైరులైన మినుము, పెసర, నూగు వంటి పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. దీని వలన పంటల దిగుబడి పెరుగుతుందని, పశువులకు మేత లభ్యమవుతుందని అన్నారు. భూమిలో మొక్కకు ఉపయోగపడే ఖనిజాల లభ్యత మెరుగవుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో గల రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతులకు పంటల సాగుపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖరరెడ్డి, కోటమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో టెక్నాలజీదే కీలక భూమిక

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ లో రెండు రోజుల నుంచి జరుగుతున్న బూట్ క్యాంప్ మంగళవారం ముగిసింది. ఎలక్ట్రికల్ సర్క్యూట్స్,హై సెక్యూరిటీ డోర్ లాకింగ్ సిస్టం, డిజైనింగ్ ఆఫ్ ఇన్నోవేటివ్ కార్డ్స్,ఇ వేస్ట్ కలెక్షన్ వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మకతతో ప్రాజెక్టను తయారు చేశారు. రాబోయే కాలంలో టెక్నాలజీ కీలక భూమిక పోషించనుందని, ఇన్నో వేటివ్ స్పిరిట్‌తో విద్యార్థులు ముంద డుగు వేయాలని అటల్ స్టేట్ ఆఫీసర్, యునిసెఫ్ కన్సల్టెంట్ అయిన సుదర్శన్ అన్నారు. వినూత్నతమైన ప్రాజెక్టులను తయారు చేయడానికి విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిం చాలని అటల్ స్టేట్ హబ్ మెంటల్ వెంకటేష్ అన్నారు.ఈ రెండు రోజుల బూట్ క్యాంపు విజయవంతంగా ముగిసినందుకు పల్నాడు జిల్లా విద్యా శాఖ అధికారిణి చంద్రకళ,ఉప విద్యా శాఖ అధికారి ఏసుబాబు,జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ అభినందనలు తెలి యజేశారు. ఈ క్యాంపులో బృగుబంద, ఆర్.కె.పురం పిన్నెల్లి, అమరావతి,75 త్యాళ్ళూరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. హెచ్ఎం ఎ.శ్రీనివాస రెడ్డి, అటల్ ల్యాబ్ ఇన్చార్జ్ కె.వి. సుబ్బారావు, మెంటర్స్ వేణు, సుజిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-కారంపూడి: 'మన శక్తి, మన గ్రహం' అనే అంశంపై ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కారంపూడి ప్రజలను చైతన్యవంతం చేయడానికి బాలభాను విద్యార్థులు గ్రామ కూడలిలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షణకు కదలి రావాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని, క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి ప్రతి ఒక్కరూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కంఠంరెడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ 55వ గ్లోబల్ ఎర్త్ డే వేడుకల సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు యోగదా ఛారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపికలను అందజేసింది. కార్యక్రమంలో హెచ్ఎం విష్ణుప్రియ, పాఠశాల కరస్పాండెంట్ శివానంద మాస్టర్, రేఖ, సుబ్బారావు, పార్వతి, పలువురు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పండ్ల తోటలను పెంచండి

విశాలాంధ్ర-దుర్గి: పండ్ల తోటలను పెంచి మంచి ఫలితాలను పొందాలని దుర్గి మండల ఏపీఓ మల్లి ఖార్జు నరావు రైతులకు అవగాహన కల్పించినట్లు మంగళవారం తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, రాష్ట్రప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు పొలాల్లో నాటే 19 రకాల పండ్ల, పూలమొక్కల మామిడి,జీడీ మామిడి, బత్తాయి, జామ, దానిమ్మ,నిమ్మ,తైవాన్ జామ, చింత, సీతాఫలం, కొబ్బరి, సపోట,నేరేడు,అంజీర,మునగ,ఆపిల్ బేర్, పామాయిల్, గులాబీ తోట ,మల్లెతోట,డ్రాగన్ ఫ్రూట్ ఈ పంటలను పండించు కోవచ్చు అన్నారు. వీటి కాల పరి మితి మూడు సంవత్సరాలు. సీడ్స్, గ్రాఫ్స్, ఎరువులు సబ్సిడీ రేట్లకే అందిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మాచర్ల : అనారో గ్యంతో గుర్తు తెలియని వృద్ధుడు(65)మృతి చెందినట్లు పట్టణ పోలీసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడు 108 ద్వారా ఈ నెల 16వ తేదీన మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్టు తెలిపారు. ప్రాథమిక చికిత్స అనంతరం అదే రోజు సాయంత్రం పోలీస్ ఎస్కార్ట్ ద్వారా నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా 21న సాయంత్రం మృతి చెందాడన్నారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి వివరాలు తెలిసిన వారు వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని వారు కోరారు.

దళితులకు అండగా ఉంటాం..

విశాలాంధ్ర-తాడికొండ: దేశంలో, రాష్ట్రంలో దళితులకు అండగా బీజేపీ ఉంటుందని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి కంతేటి బ్రహ్మయ్య అన్నారు పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బడే పురం, తాడికొండ, పొన్నెకల్లు గ్రామాలలో పర్యటించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె పోగు రాజారావు, బెజ్జం సాయిప్రసాద్, దూసరి డేవిడ్, పొన్నెకల్లు సర్పంచ్ నూక తోటి మేరెమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపి పార్టీ నాయకులు షేక్ బిలాల్, ఎం. ప్రకాష్ రావు, ఉండవల్లి నాగేశ్వరరావు, దుంపల కృష్ణ పాల్గొన్నారు.

పురందేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వినకొండ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో బీజేపీ నాయకుల నారిశెట్టి మహేష్, జిల్లా సభ్యురాలు పోలా మరియమ్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ, వినుకొండ మాచర్ల ఇంచార్జ్ మేడం రమేష్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పురందేశ్వరి కేంద్ర మంత్రిగా ఎంపీగా పనిచేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. రాష్ట్ర ప్రజలు ఆమె సేవలు గుర్తించి మళ్లీ రాజమండ్రి నుంచి పార్లమెంట్ సభ్యులుగా మూడు లక్షల పై చిలుకు మెజార్టీతో గెలిపించారని రమేష్ అన్నారు. పురందేశ్వరి భవిష్యత్తులో కేంద్రంలో అనేకమైన ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శావల్యాపురం మండలం నుంచి శివాజీ వెంకయ్య పత్తి మణికంఠ నాయుడు, మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి రాంబాబు, అచ్చయ్య, పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎండ్లూరి వీరయ్య, వెంకటేశ్వర నాయక్, లక్ష్మీనారాయణ, ఎలమంద, మారిశెట్టి మహేష్, పట్టణ బిజెపి నాయకులు సురభి, మహేష్, పోల మరియమ్మ, మహిళలు పాల్గొన్నారు.

వల్లభాపురం శౌరికి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నంబూరు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు ఆంగ్ల ఉపాధ్యాయుడు వల్లభాపురం శౌరికి మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవం కార్యక్రమం జరిగింది. గత సంవత్సరం పెదకాకాని మండలం హై స్కూల్ నుండి డిప్యుటేషన్‌పై వల్లభాపురం శౌరి నంబూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది. ఈ 8 నెలల కాలంలో స్కూలులోని విద్యార్థినీ విద్యార్థు లకు ఇంగ్లీష్ బోధనలో నైపుణ్యాన్ని పెంపొందించి ఇంగ్లీష్ మాధ్యమంలో ఆసక్తిని కలిగించారు. అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు, పాటలు, డాన్స్ ప్రోగ్రామ్స్, కల్చరల్ ఈవెంట్స్‌ను నిర్వహించి బాలల దినోత్సవం, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి వారికి బహు మతులను అందించి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయిని వసుంధర దేవి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.

జీతాలు పెంచాలని.. సీహెచ్‌ఓల నిరసన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల (సీహెచ్‌ఓ)జీతాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ ఎంసీఏ)గుంటూరు జిల్లా అధ్యక్షురాలు టి.ప్రవళిక, జనరల్ సెక్రెటరీ పల్లపాటి లింగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జి.వనజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీతాల పెంపుతో పాటు తమకు ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగ రీత్యా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటూ.. గుంటూరు డిఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏపీ ఎంసీఏ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులోని డిఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదురు రోడ్డుపై భైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరపాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈపీఎఫ్‌ను కూడా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీతాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న తాము క్లినిక్‌ల నిర్వహణ చేయడం కష్టతరముగా ఉన్న నేపథ్యంలో క్లినిక్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్‌చాట్ అందించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుండి సిహెచ్‌ఓలను మినహాయింపు ఇవ్వాలని తమ నిరసనలో తెలియజేశారు. హెచ్‌ఆర్ పాలసీ ఇంక్రిమెంట్, బదిలీలు, పితృత్వ సెలవులు అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాలు సీనియారిటీ కలిగిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాలని, 2023లో ఎన్‌హెచ్ ఉద్యోగులందరికీ 23 శాతం వేతన సవరణ ఇచ్చినప్పటికీ తమకు వేతన సవరణ చేయకపోగా ప్రతినెల ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరగటం వలన మా కుటుంబాలు ఆర్థికమైన ఇబ్బందుల్లో కూరుకుపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. 2023 జూలై నుంచి ఆన్‌లైన్ విధానంలో చెల్లింపులు జరిపిన పీబీఐలో ఉన్న అవకతవకల వలన కూడా తాము ఎంతో నష్టపోయామన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దశ వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ నిరసనలో జిల్లా నాయకులు, వైస్ ప్రెసిడెంట్ నూర్జహాన్, ట్రెజరర్ సంధ్యారాణి, చీఫ్ అడ్వైజర్ కొడాలి సృజన, జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

దాడిని ఖండించిన మాజీమంత్రి రజిని

విశాలాంధ్ర-యడ్లపాడు: ఉన్నవ ఉపసర్పంచ్ చాగంటి శ్రీధర్‌ను పార్టీనేతలతో కలిసి మంగళవారం మాజీమంత్రి విడదల రజిని పరా మర్శించారు. శ్రీధర్‌పై సోమవారం రాత్రి పథకం ప్రకారమే తెదేపా వారు దాడి చేశారని, బాధితులకు అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఇంటివద్ద చికిత్స పొందుతున్న శ్రీధర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన దాడి ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సోమవారం రాత్రి అధికార టీడీపీకి చెందిన కొందరు, ప్రణాళికాబద్ధంగా దాడి చేసి శ్రీధర్‌ను గాయపర్చారని ఆరోపించారు. పథకం ప్రకారమే అమరావతి పోలీస్‌స్టేషన్‌కు వచ్చేలా చేశారన్నారు. ఉన్నవ గ్రామం లో ఉంటున్న మండెపూడి వాసి సామినేని ధనుంజయరావును తీసుకు రావాలని అక్కడి పోలీసులచే కబురు పంపించి, స్టేషన్‌కు రప్పించినట్లు తెలిపారు. స్టేషన్ ఎదుటే 25 మంది దుండగులు ముట్టడి చేసి, శ్రీధర్‌ను గుర్తించి దాడి చేయడమేగాక, అతని కారు అద్దాలను ధ్వంసం చేశారని వివ రించారు. దాడిలో గాయపడిన శ్రీధర్ అదేరోజు రాత్రి చిలకలూరిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది నట్లు చెప్పారు. కేవలం స్థానికంగా జరిగే అక్రమాలపై ఎవరూ ప్రశ్నిం చకుండా ఉండేందుకు ఇలా తమ పార్టీ వారిపై దాడులకు దిగుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి, అలాగే పల్నాడు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోసం పోరాడతామని ప్రకటించారు. ఆమె వెంట వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు గంట శంకర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కందుల శ్రీకాంత్, సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారాజు, ఇతర నాయకులు జాజుల శ్రీకాంత్, బింజు సాంబశివరావు, గుంటా కిషోర్, వంకధారి పుల్లయ్య, గుత్తావారిపాలెం నాని తదితరులు ఉన్నారు.

మురుగు సమస్య పరిష్కరించాలి..

విశాలాంధ్ర-తాడేపల్లి: బైపాస్ రోడ్డులో ఎక్కడ చూసినా మురుగు తాండవిస్తోంది. మురుగు సమస్య పరిష్కరిం చండి మహాప్రభో అంటూ స్థానికులు అధికారులకు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇటీవల పట్టణ పౌర సంక్షేమ సంఘం, రాజ్యసభ మాజీ ఎంపీ మధు తాడేపల్లి బైపాస్ రోడ్డు అపార్ట్మెంట్లో సము దాయం సమీపంలో నిలిచిన మురుగు సమస్య పరిష్క రించాలని ఆందోళన చేపట్టిన విషయం పట్టణ ప్రజలకు విదితమే. దుర్గ ఎంక్లేవ్ తదితరచోట్ల కొంతమేర అధికారులు కదిలి పనులు చేసిన, మురుగు సమస్య పట్టణ ప్రజలను వెంటాడుతూనే ఉంది. సుందరయ్య నగర్ 21-1 రోడ్‌లో ఇళ్లల్లోకి చేరిన మురుగునీరు అంతా తటాకాలను

తలపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మురుగు నీటిలోనే వాహనాలు రాకపోకలు కొనసాగించాల్సి వస్తుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి అవసరాల కోసం బజార్ కెళ్ళి వస్తువులు కొనుగోలు చేయా లన్న బురద నీటిలోనే వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. చిన్నపిల్లలను పచారీ షాపులకు పంపించాలన్న భయ మేస్తుందని చెబుతున్నారు. మురుగు నీటిలో నడిచిన కాళ్లతోనే ఇళ్లలోకి రావాల్సి వస్తుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటిని మున్సిపల్ అధికారులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మట్టి తరలింపునకు పదుల సంఖ్యలో లారీలు..
మొక్కుబడిగా అదుపులో ఒక్కటి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు ప్రాంతంలో గత నెల రోజుల నుండి పగలు ,రాత్రి తేడా లేకుండా అక్రమంగా మట్టి రవాణా యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతవారం ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు పొన్నూరు మండల తహసిల్దార్ మహమ్మద్ జియాఉల్ హక్ ఆదేశాల మేరకు మట్టి తరలిస్తున్న టర్బో లారీని అదుపులోకి తీసుకొని పోలీసులకు స్వాధీనం చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. పదుల సంఖ్యలో లారీలు పట్టణ ప్రాంతం నుంచి పచ్చలతాడిపర్రు గ్రామ శివారులో వెలసిన లే అవుట్కు తరలిస్తున్న వాటిని చూసి చూడనట్లు వ్యవహరించటం ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టన్నుల కొద్ది మట్టిని తరలిస్తు పట్టణంలో ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టిస్తూ మితిమీరిన వేగంతో లారీలు ప్రయాణిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు "షరా మామూలే" అన్న చందనంగా తయారయ్యారు. మొక్కుబడిగా ఒక్క లారీని అదుపులోకి తీసుకొని అక్రమ మట్టి రవాణాను అదుపు చేసామని బీరాలు పలుకుతున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకొని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మార్క్సిజాన్ని-లెనినిజాన్ని
మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మార్క్సిజాన్ని, లెనినిజాన్ని నేటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సిపిఐఎం సీనియర్ నాయకులు పాశం రామారావు అన్నారు. మంగళవారం లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పాశం రామారావు మాట్లాడుతూ కారల్ మార్క్స్ కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రూపొందించినప్పుడు అది ఈ సమాజానికి పనికి రాదని చెప్పారన్నారు. కాని లెనిన్ రష్యాలో నాటి పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించి నాటి జార్ చక్రవర్తిపై విజయం సాధించి మార్క్సిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం అని నిరూపించాడు. అంతేకాకుండా పెట్టుబడిదారి విధానం సామ్రాజ్యవాద విధానంగా ఎలా రూపొంది అనే అంశాన్ని రచించాడు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, వై.కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

DOCUMENT LOST

I, MOVVA SRINIVASA RAO S/o. Movva Rama Rao, R/o. Flat No.9, Swamiji Apartment, Chandramouli Nagar 6/2, Guntur, AP am state that:- My property link document (Sale) No: 753/1984 (SRO - Prathipadu) on 18-04-2025 while shifting my house. If anybody finds it, please inform me through cont : 9581618369.

CHANGE OF NAME

I, AMBATI S RAMAPRASADARAO (Old Name), S/o. Ambati Subbarao, Resident of Door No:1-80, Pusuluru Village, Pedanandipadu Mandal, Guntur District - 522235, Andhra Pradesh. I have changed my name as AMBATI SIVARAMPRASAD (New Name) S/o. Ambati Subbarao. Hereafter my name is known as AMBATI SIVARAMPRASAD (New Name) S/o. Ambati Subbarao.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ మైనంపాటి వెంకట రమణ మణికుమార్, వయస్సు 47 సం॥లు తండ్రి సుబ్బారావు నివాసం. దేవినగర్, విజయవాడ అర్బన్-520003, తన యొక్క ఆస్తి పత్రాలైన గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి సర్వే నెం: 19/బిరు దాఖలా య.8.00 సెంట్లలో య.2.00 సెంట్లు లేక హె.0.809 భూమిని 2020వ సంవత్సరములో గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిస్టరు కాబడిన దస్తావేజు నెం:2069/2020 యొక్క ఒరిజినల్ దస్తావేజులను మరియు వాటి లింకు దస్తావేజులను విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఉదయం 11 గంటల మధ్యగల చోట సంచిని మరియు అందు గల దస్తావేజు లనుది. 15-04-2025వ తేదిన టీస్టాల్ నందు టీ త్రాగుతూ సదరు సంచిని విడిచి వెళ్ళిన దరిమిలా అందుగల అంత్యంత విలువైన దస్తావేజులను పోగొట్టుకొని యున్నారు. సదరు దస్తావేజులను గూర్చి వివరములను తెలియపరుచుచూ క్రింది ఆఫీసుకు కార్యాలయం నందు ఎవరైన వచ్చి తెల్పి యివ్వగల వారలు. సదరు దస్తావేజు లపై ఎటువంటి ట్రాన్సక్షన్స్‌ను మరియు లావాదేవీలు చేసిన యడల అవి చెల్లబడవని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

షెడ్యూలు : గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం రాయపూడి గ్రామ సర్వే నెం:19/బిగా గల య. 2.00 పొట్టు భూమికి హద్దు లు : తూర్పు : సర్వే నెం: 20, 21 పొర్లు దక్షిణం: సూతక్కీమహాలక్ష్మిగారు యితరులు విక్రయించిన భూమి, పడమర : మాచవరపు హైమవతి గారి భూమి. ఉత్తరం: కృష్ణానది పొరం. యీ నాలుగు హద్దుల మధ్య గల య.2.00 సెంట్లు లేక హె.0.809 స్థలానికి

Vijayawada. ఇట్లు:-
dt. 23-4-2025

V. ESWARAIAH CHOWDARY
HIGH COURT Advocate (8202)
YAGANATI PARK, HAILAND ROAD,
MANGALAGIRI, MANDAL. GUNTUR.DT.

లెనిన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పొన్నూరు: సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసి శాస్త్రీయ సోషలిస్టు సమాజాన్ని ఈ భూమి పై మొదట నిర్మించిన వ్యక్తి కామ్రేడ్ వీఐ లెనిన్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మంగళవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం సీపీఐ కార్యాలయం వద్ద ఆయన జయంతి ఘనంగా నిర్వహించారు. మొదట లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి షేక్ అజీమ్ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ లెనిన్ 1870 సంవత్సరం ఏప్రిల్ 22న రష్యాలోని సింబర్క్స్ పట్టణంలో జన్మించారని ప్రపంచంలో మొదటగా సోషలిస్టు విప్లవాన్ని సాధించినవాడని దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించిన మహానేత అన్నారు. ప్రజా నాట్యమండలి ప్రముఖ గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ లెనిన్ ఉద్యమకాలంలో 10 సంవత్సరాలకు పైగా ప్రవాస జీవితం గడిపారని 1917లో రష్యాలో సోషలిస్టు విప్లవం విజయవంతం చేసిన గొప్ప విప్లవకారుడని అన్నారు. లెనిన్ ప్రపంచానికి శ్రామిక వర్గానికి ఒక నినాదం అందించారు. అదేమంటే ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనాలు దాగున్నాయో తెలియనంత కాలం ప్రజలు మోసపడుతూనే ఉంటారని లెనిన్ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు షేక్ ఫక్రుల బేగ్, రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ ఎన్నికకు 28న సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర మేయర్ ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి నోటిఫికేషన్ ఉత్తర్వులననుసరించి, రాష్ట్ర పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మేయర్ ఎన్నిక నిర్వహించాలని, ఈ ఎన్నికకు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్‌ని ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల అధికారి వారిచే ఈ నెల 24 లోపు గుంటూరు నగర పాలక సంస్థ కార్పోరేటర్లకు మరియు ఎక్స్ అఫిషియో సభ్యులకు మేయర్ ఎన్నికకు సంబంధించి 28న ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరు కావలసినదిగా, ఫారం 2 నోటీసులు అందించబడతాయి. షెడ్యులు ప్రకారం ఈ నెల 28న ఉదయం 11 గంటలకు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నందు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మేయర్ ఎన్నిక జరుగుతుందని ఎలక్షన్ అథారిటీ, సి.డి.యం.ఎ డాక్టర్ పి.సంపత్ ఉత్తర్వులు జారీచేశారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు 34 వార్డ్ లోని బీసీ కాలనీలో ఐటీడీపీ వారి సహకారంతో పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

పారిశుధ్యం మెరుగునకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, డివిజన్ల వారీగా మెరుగైన పారిశుధ్య పనులు జరిగేలా ప్రజారోగ్య అధికారులు భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ గోరంట్ల, అరండల్ పేట, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ పరిశీలన

మంగళవారం ఆర్టీఓ కార్యాలయం వద్ద గల అన్న క్యాంటీన్‌ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించి, టిఫిన్ చేస్తున్న ప్రజలతో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

శంకర్ జయంతి జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: మే రెండవ తేదీన తాడేపల్లి నులకపేటలోని శ్రీ చైతన్య తపోవన్లో శ్రీ శివ కేశవ పీఠంలో శంకర్ జయంతి సందర్భంగా 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాత శివానంద సరస్వతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 2న ఉదయం 5గంటలకు మంగళధ్వని, 6 గంటలకు వల్లభా గణపతికి అలంకారార్చనలు జరుగుతాయని తెలిపారు. ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువ కావాలి: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కోరారు. ఒకటోవ, రెండోవ పట్టణ పోలీసు స్టేషన్లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్లను పరిశీలించారు. విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలను తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు. రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా యస్.పి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రెంటచింతల: మే 15 నుంచి నాలుగు రోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి నర్ర రంగస్వామి కోరారు. రెంటచింతలలోని సీపీఐ కార్యలయంలో మంగళవారం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్రా రంగస్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరుగుతున్న నియంతృత్వ కార్పొరేట్ విధానాలతో యువతకు తీరని నష్టం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, చట్ట సవరణలకు పాల్పడి, స్వలాభం కోసం కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు సిద్ధమయ్యాయన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల సంస్కరణలను తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి,ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు చేపట్టిన మహాసభల విజయవంతానికి యువత, అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజలు భారీగా తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు,తాలూరి అనిల్,పి ప్రదీప్,సామేల్ జాన్,మామిడి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున శిల్పకళా కేంద్రానికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-దుర్గి: నాగార్జున శిల్ప కళా కేంద్రానికి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నుంచి అరుదైన గౌరవం లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన వివిధ కా అమృత్ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా, దుర్గి మండలం, దుర్గి గ్రామానికి చెందిన నాగార్జున శిల్పకళా కేంద్రం నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసా చారి కుమారుడు సాయి వినయ్ కు ప్రత్యేక ఆహ్వానం వచ్చింది. ఢిల్లీలో జరిగిన వివిధ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా శిల్ప కళలకు నిలయమైన పల్నాడు జిల్లా దుర్గి శిల్పకళా కేంద్రం నుండి శిల్పాలను ప్రదర్శించారు. అద్భుతమైన శిల్పాలను తిలకించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాగార్జున శిల్ప కళా కేంద్రం నుంచి తెచ్చిన శిల్పాలను చూసి మెచ్చుకొని శిల్పి చెన్నుపాటి సాయి వినయ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ షేక్ అబ్దుల్ నజీర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చైర్మన్‌తో అధికారుల చర్చలు

విశాలాంధ్ర-తాడేపల్లి: బైపాస్ రోడ్ లోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని రీజనల్ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు కలిశారు. అలాగే సోషల్ వెల్ఫేర్ ఎండి, ప్రభుత్వ కార్యదర్శి ఎం.మల్లికార్జున రావు చైర్మన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, పేదలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు కార్పొరేషన్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

సివిల్స్‌లో పవన్ కళ్యాణ్ సత్తా

విశాలాంధ్ర-పెదకూరపాడు: అచ్చంపేట మండల పరిధిలోని రుద్రవరం గ్రామానికి చెందిన చల్లా రమేష్ కుమారుడు సివిల్స్‌లో 146 ర్యాంక్ సాధించడం వారి తల్లిదండ్రులకే కాకుండా పల్నాడు జిల్లాకి కూడా గర్వకారణమని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు. పట్టుదల ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించగలమనేందుకు నిర్వచనంగా చల్లా పవన్ కళ్యాణ్ యువతకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

సోషలిస్ట్ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప విప్లవకారుడు వీఐ లెనిన్

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రప్రథమ సోషలిస్ట్, సోషలిస్ట్ సమాజ నిర్మాణానికి లెనిన్ పునాదులు వేశాడని, సిద్ధాంత రంగంలో ఆచరణ రంగంలో లెనిన్ ఆనాటి మార్క్సిజానికి కొత్త చూపును ఇచ్చాడని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన 155వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ లెనిన్ సిద్ధాంతపరమైన అనేక సవాలను ఎదుర్కొన్నాడని, మార్క్స్ తర్వాత 40 ఏళ్లలో జరిగిన పరిణామాలను అధ్యయనం చేశాడని, ఇది పెట్టుబడిదారీ వ్యవస్థకు అంతిమ దశగాను అది శ్రామిక విప్లవాలకు ప్రారంభ దశగాను ప్రకటించాడన్నారు. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ పుస్తకంలో సామ్రాజ్యవాదాంగా అంతర్గత వైరుధ్యాలు మార్కెట్ల విస్తరణ కోసం జరిగే యుద్ధాలు అనివార్యతను గుర్తించాడని అన్నారు. మార్క్స్ భావజాలాన్ని ఆచరణలో పెట్టడానికి ఒక విప్లవకర పార్టీ అవసరమని ప్రకటించాడు, కార్మికవర్గ అగ్రగామిగా ఆ పార్టీకి రూపు దిద్దాడని, మార్క్స్ కాలంలో జరిగిన కార్మిక వర్గ తిరుగుబాటులను పెట్టుబడిదారి వర్గం అణచివేసిందన్నారు. మార్క్స్ భావ జాలాన్ని సృజనాత్మకమైనదిగా ఆచరణకు కరదీపికగా భావించేవాడని, మార్క్స్ రచనలతో నిరంతర సంభాషణ ద్వారా లెనిన్ తన దేశ కాల పరిస్థితులకు దానిని అనుమానించడంతో సరికొత్త నిర్ధారణకు రాగలిగాడని, మార్క్సును ఆచరణకు సాధనగా చేసుకొని విప్లవాన్ని జయప్రదంగా నిర్వహించగలిగాడన్నారు. ఇలాంటి గొప్ప మహా నాయకుల ఆశయ సాధన కోసం యువ కమ్యూనిస్టులు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సీపీఐ మాజీ కౌన్సిలర్ ఉయ్యాల సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, నరేంద్ర, రామావత్ బాలు నాయక్, గోహార్ జానీ పాల్గొన్నారు.

క్రీడా కోటా పెంపు హర్షం

-క్రీడాకారుల ప్రయోజనాలపై దృష్టి పెట్టిన సీఎంకి కృతజ్ఞతలు

-రానున్న రోజుల్లో యువత క్రీడల పట్ల ఆకర్షితులయ్యే అవకాశం

-క్రీడాంధ్రప్రదేశ్, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ప్రభుత్వం అడుగులు

-జీవో 4 విడుదలపై క్రీడా సంఘాల ప్రతినిదుల హర్షం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : క్రీడా కోటా ను రెండు నుంచి మూడు శాతం పెంచి, ప్రవేశ పరీక్షతో సంబంధం లేకుండా క్రీడాకారులను నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా జీవో నెంబర్ 4 విడుదల చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి క్రీడా కోటా పెంపుపై హర్షం వ్యక్తం చేశారు. దక్షిణ భారత అథ్లెటిక్ క్రీడల మానటరింగ్ కమిటీ చైర్మన్ ఆకుల రాఘవేంద్రరావు, ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, జూడో అసోసియేషన్ సీఈవో వెంకట్ నామిశెట్టి ఈ సమావేశంలో మాట్లాడుతూ క్రీడా కోటాను పెంచాలని, ప్రవేశ పరీక్షతో సంబందం లేకుండా నేరుగా ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ 2024 అక్టోబర్ 9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్లు వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనికి స్పందనగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం నారా చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారని కొనియాడారు. ఇప్పటి వరకు రెండు శాతమే ఉన్న క్రీడా కోటాను మూడు శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసి క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. క్రీడల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని తెలిపారు. గతంలో కంటే మెరుగైన అవకాశాలు క్రీడాకారులకు అందేలా కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫామ్ సర్వీసులన్నిటిలోనూ పోటీ పరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గతంలో 29 క్రీడలకు మాత్రమే స్పోర్ట్స్ రిజర్వేషన్ వర్తించేదని, 3శాతం అమలుతో 65 క్రీడలకు రిజర్వేషన్ వర్తిస్తుందని, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరిమితి 10 సంవత్సరాల్లోపు మాత్రమే ఉండేదని, ఈ నిబంధనను ఎత్తివేయడం క్రీడాకారులకు మంచి ఉపశమనం అని స్పష్టం చేశారు. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు%-%1 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చిన వారికి గ్రూపు%-%2 పోస్టులు, ఏషియన్ పారా గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు%-%2 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చిన వారితో పాటు పోటీల్లో పాల్గొన్నవారికి గ్రూపు%-%3 పోస్టులు, ప్రపంచ కప్, ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే వారికి గ్రూపు%-%3 పోస్టులు, జాతీయ క్రీడల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినవారికి గ్రూపు%-%3 పోస్టులు ప్రవేశ పరీక్షతో సంబంధం లేకుండా నేరుగా వస్తాయని వివరించారు. క్రీడాకారుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కి, శాప్ వీసీ అండ్ ఎండీ పి.ఎస్.గిరీషా కి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీ పోస్టులతో ఈ జీవో ఉత్తర్వులు అమలు కావడం శుభపరిణామమన్నారు. ఈ ఉత్తర్వులతో రానున్న రోజుల్లో యువత క్రీడలకు అమితంగా ఆకర్షితులయ్యే అవకాశాలు మెండుగా ఉన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ఈ జీవో ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ప్రశంస పత్రాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): జక్కంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిభ గల పేద విద్యార్థులకు 1 నుండి 5 తరగతిలోని విద్యార్థులకు ప్రశంస పత్రాలు గోల్డ్ మెడల్స్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మిడ్ టౌన్ విజయవాడ వైస్ ప్రెసిడెంట్ త్రినాథ్ గారు మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగుల నింపాలనేదే మా ధ్యేయంగా ప్రతిభను ప్రోత్సహించాలనే ధ్యేయంతో పని చేస్తున్నామన్నారు. అధ్యక్షులు గుడిపాటి కిషోర్ గారు సెక్రటరీ సుందర్ రెడ్డి గారు మద్దినేని శ్రీనివాస్ గారు, విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని కోరారు. ఉపాధ్యాయుడు నెహ్రూ చొరవతో రోటరీ క్లబ్ మిడ్ టౌన్ వారిని సంప్రదించి బహుమతులను అందచేయుటకు కృషి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం యూసఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇమామి ప్యూర్ గ్లో బ్రాండ్ అంబాసిడర్ గా రాశి ఖన్నా

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ప్రముఖ పర్సనల్ కేర్, హెల్త్ కేర్ కంపెనీ ఇమామీ ప్యూర్ గ్లోని పరిచయం చేస్తూ రూ. 4000 కోట్లను మించి బ్రైటెనింగ్ క్రీమ్ కేటగిరీలో తన ప్రవేశానికి శుభారంభం చూపింది. ఒక సంపూర్ణ స్కిన్ కేర్ సొల్యూషన్ అయిన ఈ బ్రాండ్ ను మరింత ఆకర్షణీయంగా అందివ్వడానికి, దేశమంతటా కన్స్యూమర్ల వద్దకు చేరడానికి, ఇమామి వారు ప్యూర్ గ్లో యొక్క అంబాసిడర్ గా రాశి ఖన్నాను చేర్చుకున్నారు. ఇమామి లిమిటెడ్ వైస్ ఛైర్మన్, హోల్ టైమ్ డైరెక్టర్ మోహన్ గోయెంకా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్యూర్ గ్లో ఈ కేటగిరీలో ఒక సరిక్రొత్త యుగానికి శుభారంభాన్ని అందిస్తుందని తమకు గట్టి నమ్మకం ఉందని అన్నారు. ఇమామి ప్యూర్ గ్లో 8 గ్రాములు,15 గ్రాములు, 25 గ్రాములు, 50 గ్రాముల ప్యాక్ సైజుల్లో క్రమంగా రూ. 10, 25, 65, 125 ధరల్లో లభ్యమవుతున్నాయి.

హెచ్సిఎల్ జిగ్సా 6వ ఎడిషన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): అంతర్జాతీయ వ్యాపార సంస్థ హెచ్సిఎల్ గ్రూప్, పాఠశాల విద్యార్థుల కోసం భారతదేశంలో అతిపెద్ద సమస్య పరిష్కార అంచనా వేదిక అయిన హెచ్సిఎల్ జిగ్సా ఆరవ ఎడిషన్‌ను ప్రకటించింది. ఆవిష్కరణ, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిన హెచ్సిఎల్ జిగ్సా.. సృజనాత్మక, తార్కిక ఆలోచన ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి యువతను శక్తివంతం చేస్తూనే ఉంది. ఈ వేదిక 6 నుండి 9 తరగతుల పాఠశాల విద్యార్థులలో పరిశోధన, విమర్శనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్‌తో సహా 21వ శతాబ్దపు కీలకమైన నైపుణ్యాలపై అంచనా వేస్తుంది. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి వీటిని వర్తింపజేయడంలో వారికి సహాయపడుతుంది. ఆసక్తిగల విద్యార్థులు లేదా పాఠశాలలు పోటీలో పాల్గొనడానికి జూలై 31వ తేదీలోపు సంబంధిత వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చు. జిగ్సా విజేతలు హెచ్సిఎల్ యొక్క ఇన్నోవేషన్ ల్యాబ్‌లకు వెళ్లేందుకు అవకాశం పొందుతారు. అక్కడ వారు అత్యాధునిక సాంకేతికతలను, వాస్తవ ప్రపంచ సవాళ్లను అన్వేషిస్తారు. సమస్య పరిష్కారంలో భవిష్యత్తు నాయకులుగా మారడానికి వారికి అధికారం ఇస్తారు.

జీడిఎంఎం అధినేతకు ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ:– తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జూనియర్ సంస్థల చైర్మన్ గోవిందపల్లి ప్రసాద్ ను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య డివిఆర్ కాలనీ నందు గల ఆయన నివాసంలో కూటమి నేతలతో కలిసి పరామర్శించారు గత కొంతకాలంగా అనారోగ్యంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న సీనియర్ నేత జీడిఎంఎం విద్యాసంస్థల చైర్మన్ గురబింద పల్లి ప్రసాద్ ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో ఆమె పరామర్శించారు ఇంటి వద్దనే ఉంటూ ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనను కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ పక్వాడ పక్షోత్సవం

విశాలాంధ్ర,ఉయ్యూరు : అంగన్వాడీ కేంద్రాల్లో ఈనెల 8 నుండి జరుగుతున్న పోషకాహార పక్షోత్సవం మంగళ వారంతో ముగిసింది. ఉయ్యూరు నగరపంచాయితీ పరిధి పలు సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కేర్ టు యాక్షన్ సంస్థ మేనేజర్ గ్రేస్, డాక్టర్ విద్యాసాగర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని గర్భిణులు, చంటి పిల్లలు ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. పిల్లల్లో వచ్చే ఊభకాయం నివారణకు సూచనలుచేశారు. పిల్లల పోషకాహారం పై ఏఎన్ఎమ్లు తెలియచేశారు. ఈసందర్భంగా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పోషణ పక్వాడ గురంచి సూపర్ వైజర్ బేబీ సరోజిని సవివ రంగా తెలియ చేశారు.

మలబార్ గోల్డ్ డైమండ్స్ లో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లు

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : మలబార్ గోల్డ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను ప్రకటిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ %౮% అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తోందన్నారు. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి, అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోందన్నారు. అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ %౮% డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తన్విక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించిందన్నారు. మలబార్ గ్రూప్ మార్కెటింగ్ మేనేజర్ కాశం మాట్లాడుతూ 'శ్రేయస్సు కొత్త ఆరంభాల శుభదినంగా అక్షయ తృతీయ పర్వదినం, అపారమైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. సాటిలేని విలువ కాలాతీత డిజైన్లను అందించడం ద్వారా, మలబార్ గోల్డ్ %౮% డైమండ్స్ వద్ద, మా కస్టమర్లకు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నామని ఈ అవకాశాన్ని విజయవాడ ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.